ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/72/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 10.09.2025 (బుధవారం) నుండి 14.09.2025 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో (ఈరోజు మధ్యాహ్నం 0100 గంటల నుండి 11.09.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు తరువాత మూడు రోజులలో (11.09.2025 ఉదయం 0830 గంటల నుండి 14.09.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

మొదటి రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణా రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

రెండవ రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణా రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

ముడవ రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

బలమైన ఉపరితల గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తెలంగాణా రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

నాల్గవ రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఐదోవ రోజు: భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పొలంలో నుండి మురుగు నీటిని తీసివేయడానికి కాలువలు చేసుకోవాలి.
- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అధే విధంగా రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 15 కిలోల ఎంఒపిని అదనపు నీటిని తీసివేసిన తర్వాత పంటను అధిక తేమ ఒత్తిడి నుండి కోలుకోవడానికి వేసుకోవాలి.
- వర్షాధార పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.

**వరి**

- ప్రస్తుతం వరి పంట పిలక దశ నుండి అంకురం దశలో ఉన్నది.

- వరిలో పైపాటుగా రసాయన ఎరువులు దుబ్బు చేసే దశలో మరియు అంకురం తొడిగే దశలో బురద పదునులో మాత్రమే పొలంలో సమానంగా వెదజల్లి మరలా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.
- కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు ఆశించకుండా వరి పొలంగట్లను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు, పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేట్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో ఆకుముడత ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో పొట్టకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2.5 మి.లీ. వాలిడామైసిన్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రిఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి మందును లీటరు నీటికి కలిపి కాండం మొదలు తడిచేలా పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రస్తుతం పంట పూత దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. ప్లాంటామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి
  - ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి
  - 0.5గ్రా. ఇమమేక్ టిన్ బెంజోఏట్ లేదా 0.3మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో పచ్చదోమ మరియు తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. 1500 పిపియం వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.3గ్రా. ఫ్లునికామిడ్ లేదా

0.75మి.లీ. సల్ఫాక్సాఫ్లోర్ మందును 5మి.లీ. 1500 పిపియం వేపనూనెతో పటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- ప్రస్తుతం పంట మోకాలి ఎత్తు దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉన్నది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజోన్నలో పేనుబంక ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - ఎకరానికి 8-10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చాలి.
  - 2మి.లీ. డైమిథోయెట్ లేదా 1 గ్రా. ఎసిఫేట్ లేదా 0.35గ్రా. ఫ్లోనికామైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మొక్కజోన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పోయాలి.

**కంది**

- ప్రస్తుతం పంట కొమ్మలు ఏర్పడే దశలో ఉన్నది.
- నీటి ముంపుకు గురైన పంటలో ఫైటాఫ్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుతం పంట పూత దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో అంత్రాక్నోస్ ఆకుమచ్చ మరియు కాయ తెగుళ్ళ ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 2.5గ్రా. టేబుకొనజోల్ + సల్ఫర్ లేదా 1.5గ్రా. పైరక్లోస్ట్రోబిన్ + ఇపక్సికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మందును పోయాలి.

**వేరుశనగ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పేరుశనగలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పేరుశనగలో శనగ పచ్చ పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
  - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- అధిక వర్షాల వలన టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమడులలో నారు కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్క మొదళ్ళ చుట్టూ పోయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - ఎకరానికి 8-10 (నీలం, పసుపు మరియు ఎరుపు రంగు) జిగురు అట్టలను అమర్చాలి.
  - 2మి.లీ. థయాక్లోప్రిడ్ లేదా 2మి.లీ. క్లోర్ ఫెనపిర్ లేదా 2.5మి.లీ. టోల్ ఫెన్ పైరాడ్ లేదా 1.2గ్రా. డైఫెన్ థయూరాన్ మందును 5మి.లీ. 1500పిపియం వేపనూనెతో పాటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు, ఐబిడి మరియు ఫౌల్ పాక్స్ సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Unit (ACRU),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad 30.

Bulletin No. XXXVI/72/2025

## WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 10.09.2025 (Wednesday) TO 14.09.2025 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 30°C to 35°C and 22°C to 26°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at few places over different parts of the state during next two days (i.e., from 1300 hrs of 09.09.2025 to 0830 hrs of 11.09.2025) and light to moderate rains or thundershowers very likely to occur at many places over different parts of the state during later three days (i.e., from 0830 hrs of 11.09.2025 to 0830 hrs of 14.09.2025). The maximum and minimum temperatures are likely to range between 27°C to 34°C and 22°C to 26°C respectively.

**Warning:**

**Day 1:** Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Bhadradri Kothagudem, Khammam, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Kamareddy districts of Telangana.

Strong Surface Winds (30-40 kmph) very likely to prevail at isolated places in remaining districts of Telangana.

**Day 2:** Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, Nirmal, Jayashankar Bhupalpally, Mulugu, Mahabubabad districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri districts of Telangana.

Strong Surface Winds (30-40 kmph) very likely to prevail at isolated places in remaining districts of Telangana.

**Day 3:** Heavy Rainfall very likely to occur at isolated places in Kumarambheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Warangal, Hanamkonda districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy districts of Telangana.

Strong Surface Winds (30-40 kmph) very likely to prevail at isolated places in remaining districts of Telangana.

**Day 4:** Heavy Rainfall very likely to occur at isolated places in Nizamabad, Jayashankar Bhupalpally, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Jangaon, Yadadri Bhuvanagiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in ALL districts of Telangana.

**Day 5:** Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Bhadradri Kothagudem, Yadadri Bhuvanagiri, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Narayanpet districts of Telangana.

Thunderstorm accompanied with Lightning and Gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in ALL districts of Telangana.

## Weather based Agro Advisories

- In view of heavy rainfall forecast at isolated places, farmers are advised to provide drainage channels in the rainfed crop fields.
- In view of heavy rainfall forecast, temporarily postpone the spraying of chemicals in the agricultural fields.
- In view of the thunderstorm accompanied with lightning forecast, farmers are advised to move away from water bodies, electric poles and wires and further advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheep's to take shelter under trees.
- Apply 25 kg Urea and 15 Kg MOP per Acre after draining out excess water to recover the ID crops from excess moisture stress.
- Farmers are advised to form dead furrows or conservation furrows after last Intercultivation to conserve the moisture in the ID crops.

### Rice

- The crop is at tiller initiation to panicle initiation stage.
- Farmers are advised to apply Nitrogen and Potassic fertilizers at maximum tillering stage and at panicle initiation stage as top dressing by draining out the water temporarily from the field and let the water 48 hours after application.
- Keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.
- Prevailing weather conditions are congenial for incidence of stem borer in rice. To control, spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at Tiller Initiation stage in endemic areas.
- Prevailing weather conditions are congenial for the incidence of BLB in rice. To control
  - Advised not to apply nitrogen fertilizers temporarily and drain out the water from the fields also.
  - Advised to spray Plantomycin @ 0.2 g + Copper Oxy Chloride @ 3 g or Agrimycin 0.4g + Copper Oxy Chloride 3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml or Tricyclazole + Mancozeb @ 2.5g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Folder in Rice. To control, spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.3 ml or Flubendiamide @ 0.1 ml per litre of water.

- Prevailing weather conditions are congenial for the incidence of Sheath Rot in rice. To control, spray Validamycin @ 2.5 ml or Hexaconazole @ 2 ml or Propiconazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin 75 WG @ 0.4g per liter of water.

**Cotton**

- The crop is at flowering opening to boll elongation to boll development stage.
- Prevailing weather conditions are congenial for the incidence of Bacterial Leaf Spot in cotton. To control spray, Copper-Oxy-Chloride @ 3g + Plantomycin @ 0.1g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in cotton. To control,
  - Manually collect and destroy egg masses and newly emerged larvae
  - Initial stage advised to spray 5% NSKE
  - Advised to spray Emamectin Benzoate @ 0.5g or Flubendiamide @ 0.3 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Jassids and Thrips in cotton. If incidence is very low advised to go for spraying of Neem oil 1500ppm @ 5 ml. If incidence is severe spray Fipronil @ 2 ml or Acetamiprid @ 0.2 g or Flonicamid @ 0.3g or Sulfoxaflor @ 0.75ml per liter along with Neem Oil 1500 ppm @ 5 ml per liter of water.

**Maize**

- The crop is at knee high stage to tasseling and cob development stage.
- Prevailing weather conditions are congenial for the incidence of Fall Army Worm in Maize. To control,
  - Spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
  - Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.
- Prevailing weather conditions are congenial for the incidence of Aphids in Maize. To control
  - Install yellow sticky traps 10 per acre.
  - Spray Dimethoate @ 2 ml or Acephate @ 1g or Flonicamid @ 0.35g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stalk Rot in Maize. To control soil drench with Carbendazim @ 1 g or Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Redgram**

- The crop is at branching stage.
- Prevailing excess moisture/water logged conditions are congenial for occurrence of Phytophthora Wilt in Redgram. To overcome drain out excess water from the fields. If incidence is noticed, after cessation of rains, soil drench with Metalaxyl @ 2g per liter of water.

**Soybean**

- The crop is at flowering to pod elongation and pod development stage.
- Prevailing weather conditions are congenial for the incidence of Anthracnose Leaf Spot and Pod Blight in Soybean. To control, spray Propiconazole @ 1.0 ml or Tebuconazole + Sulphur @ 2.5g or Pyraclostrobin + Epoxyconazole @ 1.5 g per liter of water.

- Prevailing weather conditions are congenial for the incidence of Stem Rot in Soybean. To control soil drench with Copper-Oxy-Chloride @ 3 g or Carbendazim @ 1 g per litre of water.

## Groundnut

- Prevailing weather conditions are congenial for the incidence of Tikka Leafspot in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorothalonil @ 2.0 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Rot in groundnut. To control, spray Hexaconazole @ 2 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Helicoverpa in groundnut. To control,
    - Arrange 4-5 pheromone traps per acre to monitor the pest
    - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae
    - At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.

## Vegetables

- Heavy rains are congenial for the occurrence of damping off in nurseries of Tomato, Brinjal, Chilli and Mari Gold. To control, after cessation of rains, drench the soil with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.
- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
    - Clip the infested shoots and destroy
    - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in chillies. To control,
    - Install sticky traps of Yellow, Blue and Red 8-10 per acre
    - Spray Thiacloprid @ 2ml or Chlorfenapyr @ 2ml or Tolfenpyrad @ 2.5 ml or Diafenthiuron (Pegasus) @ 1.2 g along with Neem Oil 1500 PPM @ 5ml per liter of water.

## Livestock

- Prevailing weather conditions are congenial for the occurrence of
    - Ranikhet, IBD and Fowl Pox disease in poultry, ET and PPR in Sheep
    - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
    - Deworming in Sheep

Principal Scientist (Agro) & Head